జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల | పెద్దపల్లి | రాజన్న సిరిసిల్ల
బుధవారం 08 ఏప్రిల్ 2026 12 పేజీలు

## విద్యార్థులు వసతులు విని యోగించుకోవాలి
# కలెక్టర్ గరిమా అగ్రవాల్



**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి** వేములవాడలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల రెసిడె న్షియల్ విద్యాలయంలో ఆకస్మికంగా సం దర్శినజిల్లా కలెక్టర్ ప్రభుత్వ రెసిడె న్షియల్ విద్యా లయాల్లో ప్రభుత్వం

2

## ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన
# కలెక్టర్,ఎమ్మెల్యే

**తిమ్మాపూర్ ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, నల్లగొండ గ్రామాల్లోగల ప్రభుత్వ స్థలాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పరి శీలించారు.

2





## కరీంనగర్‌లో సగరులకు భూమి
# కేటాయింపుపై కీలక ముందడుగు
### మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూల స్పందన -కలెక్టర్‌కు సిఫార్సు

**వీణవంక, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సగరులకు భూమి కేటాయింపుపై ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. సగరుల సంక్షేమం, స్థిర నివాసం కోసం భూమి కేటాయించాలని కోరుతూ ఆ సంఘం ప్రతినిధులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

2

# ప్రజల ప్రాణాలు కాపాడడమే నా కర్తవ్యం
### నా మీద కొపం ఉంటే జైల్లో పెంట్టండి..డంపింగ్ యార్డును రద్దు చేయండి
### నిరాహార దీక్షలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి :** హుజూరాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడడమే నాకర్తవ్యమని, ప్రభుత్వానికి నామీద కోపం ఉంటే కేసులు బానాయించి జైల్లో పెట్టండి కాని ప్రజల ప్రాణాలతో చెలగాటాలు అడవద్దని ఎమ్మెల్యే పాడి కౌశిన్రెడ్డి అన్నారు. హుజూరాబాద్ మండలంసిర్సపల్లి గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా గత 16 రోజులుగా జేఏసీ అద్వర్యంలో కొన సాగుతున్నదీక్షలో మంగళవారం 24 గంటల నిరాహార దీక్షలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అమరవీరులను స్మరించుకుని నిరాహార దీక్షలో కూర్చున్నారు.

2



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
## జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

**సుల్తానాబాద్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను జడ్జి గణేష్ ప్రారంభించారు.

2



## కరీంనగర్‌లో సగరులకు భూమి

# కేటాయింపుపై కీలక ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ నేతృత్వంలో మంగళవారం మంత్రి నివాసంలో భేటీ జరిగినది. సగరుల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి కోసం అవసరమైన చర్యలపై వారు మంత్రితో విస్తృతంగా చర్చించారు.వినతిని శ్రద్ధగా విన్న మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వెంటనే సిఫార్సు చేసినట్లు తెలిపారు. సగరులకు భూమి కేటాయింపుపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బీసీ వర్గాల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, సగరుల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని వెల్లడించారు.

సగరుల సంఘం నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భూమి కేటాయింపు త్వరితగతిన అమలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు వసతులు విని యోగించుకోవాలి

# కలెక్టర్ గరిమా అగ్రవాల్

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.





# ప్రజల ప్రాణాలుకాపాడడమే నా కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసనకు విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలు దీక్షా స్థలాన్ని నింపివేసి ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల తరపున చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రాణాలైన అర్పిస్తానని డంపింగ్ యార్డు మాత్రం నిర్మాణం చేపట్టనివ్వనని చెప్పారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాంజేదర్, కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జ్ ప్రణవ్బాబులు ముందుడి ఉద్యమం చేయాలని, నేను మీ వెనుకనే ఉంటానని, రాజీకీయ లబ్దికోసం దీక్ష చేయడం లేదని అన్నారు. అఖిల పక్షలు అన్ని



కలిసి కట్టుగా ముందుకు సాగి డంపింగ్ యార్డు రద్దుకు ఉద్యమం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో అఖిల పక్ష నాయకులు ఈశ్వర్రెడ్డి, గోపాల్రావు, హన్మంతుగౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, రైతు సమాఖ్య జాతీయ అద్యక్షుడు రామారావు, రాజపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, రవీందర్రావు, లావణ్య, సిందూజ, ప్రతాప తార, బండ నరేష్, మంజలు, నాయకులు బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ప్రభాకర్రావు, అపరాద ముత్యంరాజు, కొయ్యడ శ్రీదేవి, ప్రభావతిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ సర్కారు డంపింగ్ యార్డు రద్దు చేయకుంటే ఎన్జీటీ ని ఆశ్రయిస్తాం: మాజీ ఎంపీ వినోద్కుమార్

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ఒక రోజు నిరాహారదీక్షకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పజలు చేపట్టిన డంపింగ్ యార్డు ఉద్యమం చూస్తుంటే తెలంగాణ ఉద్యమం గుర్తొస్తుందని, పోరాటం చేస్తే ఏదైనా సాధించుకోవచ్చని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారన్నారు. హుజూరాబాద్ ప్రజలు ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకెళితే డంపింగ్ యార్డు ఉద్యమం గుర్తొస్తుందిని, పోరాటం చేస్తే ఏదైనా సాధించుకోవచ్చని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారన్నారు. హుజూరాబాద్ ప్రజలు ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకెళితే డంపింగ్ యార్డు రద్దవుతుందని చెప్పారు. డంపింగ్ యార్డు కోసం సర్కారు నయాపైసా పెడుతాలేదని, ప్రభుత్వం టెండర్లు వేసి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పుతుందని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది టెండర్లు పిలిచి, ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలుస్తున్నారని పేర్కొన్నారు. రాంకి అనే సంస్థ హుజురాబాద్ ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ రాంకీ అనే కంపెనీ పెడతామని భూమి చూడటం జరిగిందని, ఆర్డీఓను అడిగితే ప్రభుత్వ భూమి ఎంత ఉందని 120 I ఎకరాల ప్రభుత్వ భూమి వివరాలు ప్రభుత్వం అడిగినట్లు తెలిపారు. హైదరాబాద్ జవహర్ నగర్ లో 60 వేల మంది ప్రజలు డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగ, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ కూడా ఈ రాంకి సంస్థ డంపింగ్ యార్డు నిర్వాహణ చూస్తుందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డు ద్వారా వాసన రాదు... అన్ని మేమే చూసుకుంటామని మాయమాటలు చెపుతారని, ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సికింద్రాబాద్ లెక్క వరంగల్‌కరీంనగర్ ను జంటనగరాలను చేస్తామని చొప్పదండి సభలో ప్రజలకు మాయమాటలు చెప్పినట్టు గుర్తు చేశారు. డంపింగ్ యార్డును రద్దు చేయాలని, ఒక వేళ ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేస్తామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిమ హాస్పిటల్ వైద్యులు న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బందికి, కక్షిదారులుతో పాటు సుమారు 150 మందికి బి.పి., షుగర్, ఇసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలని, ఆకు కూరలు, మిటమిన్లు లభించే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లుల ద్వారా వచ్చే కాలుష్యంతో రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వయసు మీరిన వారికి మితాహారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, ప్రతిమ సీఈవో సి. రాంచందర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి యన్ ప్రసాద్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ కౌశిక్ , ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతా రెడ్డి, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, పడాల శ్రీరాములు బోయిని భూమయ్య పడాల అంజయ్య, జోగుల రమేష్, సామల రాజేంద్రప్రసాద్ , ఆవుల శివకృష్ణ , వడ్లకొండ రవికిరణ్, మల్యాల కరుణాకర్, ఆర్. నర్సయ్య, వేముల స్నేహ, మాడూరి పృథ్వీ, లెక్కల గంగాధర్ లతో పాటు ప్రతిమ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన

# కలెక్టర్,ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

అల్గునూరు గ్రామంలో 4 ఎకరాలు, నల్లగొండలో 210 ఎకరాల ప్రభుత్వ స్థలలాను పరిశీలించారు. నివేశన స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇప్పించడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ సొంతికలను సాకారం చేయాలనే సంకల్పంతో ఈ స్థలాల పరిశీలన చేశారు. ఈ గ్రామాల్లో అనువైన ప్రదేశాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను నిరుపేదలకు ఇచ్చేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, అసైన్ మెంట్ కమిటీ ఆమోదం మేరకు సత్వర చర్యలు తీసుకుంటామని, ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతులు పొందేలా చూస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు ఎ.రమేశ్ యాదవ్, గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి,చిందం కిష్టయ్య, పి.శ్రీకాంత్, నాగేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ రావు, నల్లగొండ సర్పంచ్ మారుతితోపాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- మాదకద్రవ్యాలు,గంజాయి లాంటి పదార్థాలను కనిపెట్టే నార్కోటిక్ డాగ్స్ చే తనిఖీలు
- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.
- సరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలు,15 లీటర్ల మద్యం స్వాధీనం
- సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి



**సిరిసిల్ల క్రైమ్ ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి )**

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం గా జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.

ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం,అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.. అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పి హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ నియామకం

### అధ్యక్షుడిగా భీమర లక్ష్మణ్

### శతాబ్ది ఉత్సవాల వేళ..ఇందుర్తిలో హిందూ ధర్మ భేరి

**చిగురుమామిడి/ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )**



గ్రామంలో ఈనెల 26న నిర్వహించనున్న సంఘ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు "శ్రీహరి హర హిందూ సమ్మేళన సమితి"నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఇందుర్తి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా భీమర లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా దేవునూరు చంద్రయ్య, గట్టు ఎల్లయ్య, కోశాధికారిగా అచ్చ రవీందర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా జి. మధుసూదన్ రెడ్డి, ఎన్. కిరణ్, ఎం. చంద్రయ్య, కె. సంతోష్, కె. శ్రీనివాస్ రెడ్డి, కె. శ్రీనివాస్, ఎస్. అనిల్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆవుల కుమార్, మొగిలి సంపత్ మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడానికి, సామాజిక సమరసతను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేవాలయ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం, దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే ఈ సమ్మేళన ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు జమ్మికుంట యువకుడు ఎంపిక

**జమ్మికుంట, ఏప్రిల్07 ( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం కి చెందిన పాతకాల ప్రశాంత్ జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఏప్రిల్ 8 నుండి 12 వరకు ఒడిశా రాష్ట్రంలోని కటక్ నగరంలో నిర్వహించనున్న ఫస్ట్ ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్షిప్లో తెలంగాణ రాష్ట్రం నుండి ఆయన పాల్గొననున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ 2012 సంవత్సరం నుంచి అథ్లెటిక్స్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. క్రీడల్లో తన ప్రతిభను కొనసాగిస్తూ రోయింగ్లోనూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల క్రీడాభిమానులు ప్రశాంత్కు అభినందనలు తెలుపుతూ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



### పదిరఎల్లమ్మ గుడికి 75 వేల విరాళం...

## చెస్ మాజీ డైరెక్టర్ మల్లారెడ్డి....

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరా గ్రామానికి చెందిన చెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి తన తండ్రి కుంభాల మల్లారెడ్డి జ్ఞాపకార్థం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద తాగునీటి వసతి కల్పించడానికి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 75 వేల రూపాయల విరాళము గౌడ సంఘ సభ్యులకు మంగళవారం అందజేశారు. గౌడ సంఘం వెంటనే మాజీ సర్పంచ్ కుంభాల వజ్రమ్మ ,మల్లారెడ్డి భూమి పూజ చేశారు .వారిని గౌడ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు .కార్యక్రమంలో వార్డు సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు



## మహిళలకు కుట్టుమిషన్ నైపుణ్యంలో శిక్షణ..

**జమ్మికుంట, ఏప్రిల్07 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మహిళ సంఘాల సభ్యులకు చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మెప్మా పిడి స్వరూప రాణి, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆదేశాల మేరకు కుట్టుమిషన్ స్టిచింగ్ నైపుణ్యంలో మెలుకువలపై శిక్షణ కార్యక్రమం మంగళవారం జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఇనిస్టిట్యూట్లో నిర్వహించారు.. కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఏం.సి మల్లేశ్వరీలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని మహిళ సంఘ సభ్యులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని తెలిపారు . మహిళలు ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ ఉంటారని, దానిలో నైపుణ్యం పెంచేందుకు ఇది ఒక్క గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో 41మంది సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు సాధన, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై స్పందించడం మా బాధ్యత

**కోనరావుపేట సెస్ ఏఈ దివ్య...**

కోనరావుపేట, ఏప్రిల్.07(ప్రజా జ్యోతి) విద్యుత్ సమస్యలపై స్పందించడం మా బాధ్యత అని కొనరావుపేట సెస్ ఏఈ దివ్య పేర్కొన్నారు.విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ వేములవాడ సర్కిల్ పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం పొలం బాట ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవలు, వ్యవస్థ మెరుగుదలపై రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం, లైన్మెన్ శ్రీనివాస్, సిబ్బంది రామస్వామి,శ్రీకాంత్, శ్రావణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ట్రాక్టర్లకు ఉపాధి కల్పించండి కార్మిక యజమాన్యం విజ్ఞప్తి....

### తాసిల్దార్ కు వినతిపత్రం....

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ముందట పదిరా, హరిదాస్ నగర్ ట్రాక్టర్ కార్మిక యజమాన్యం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇసుక ఆన్లైన్ విధానం ద్వారా మా గ్రామాల చెందిన ట్రాక్టర్లు కార్మికుల ఉపాధి కోల్పోతున్నామని ఇసుక ఎత్తే విధానము మా గ్రామాల వారికి అప్పగించాలని ఉపాధి లబ్ధి పొందుతారు లేకపోతే ట్రాక్టర్లకు ఉపాధి కోల్పోతామని ట్రాక్టర్లు యజమానులు మా గ్రామాలయ వారికి కేటాయించిలానే దాని ద్వారా ఉపాధి పొందుతామని ట్రాక్టర్ల యజమానుల సంఘం కార్మిక ఉపాధి కోసం ఈరోజు స్థానిక తహసిల్దార్ సుజాత కు వినతిపత్రం అందించారు.




## 108 సిబ్బందికి ఉత్తమ పురస్కారాలు

**హుజురాబాద్, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ 108 సిబ్బందికి ఉత్తమ పురస్కార అవార్డులను అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఈ అవార్డులను అందజేశారు. రాష్ట్ర ఉత్తమ ఈఎంటి గా రోంటాల సురేష్ కుమార్, ఉత్తమ పైలట్ గా సుంకరి అశోక్ రెడ్డిలకు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియానో, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా ఈఎంఈ సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుచేయాలి

### నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి
### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -07 (ప్రజాజ్యోతి )** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు.గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహారెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలపై స్పందించడం మా బాధ్యత

### చెస్ ఏఈ పృథ్వీధర్ గౌడ్.....

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం రోజు ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను ఏఈ బుర్ర పృథ్వీధర గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీసీఎల్ ఎస్ సి ఈ బిక్షపతి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో సమస్యల పట్ల అవగాహన కల్పించి పరిష్కరించడం జరుగుతుందన్నారు .క్షేత్రస్థాయిలో విద్యుత్ స్తంభాలు లేనియెడల ఆ ప్రాంతంలో వారు ఒక విద్యుత్ మీటర్కు డబ్బులు కడితే అక్కడికి వరకు విద్యుత్ లైను సమకూరుస్తామని డబ్బులను మీ సేవలో కట్టాలని అంతా ఆన్లైన్ విధానం ఉంటుందన్నారు .గ్రామంలో సమస్య తీర్చడానికి ఒక ట్రాన్స్ఫార్మర్ అవసరం అని కొన్ని వార్డుల్లో విద్యుత్ స్తంభాల అవసరమని నారాయణపూర్ సర్పంచ్ దొమ్మాట నరసయ్య విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా బాటలో కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్ 15 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆధునికరించారు. ఈ కార్యక్రమంలో ఒకసారి ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, రమేష్, లైన్మెన్ ప్రవీణ్, విద్యుత్ సిబ్బంది నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# మరణించాడు,ప్రాణదాతగా నిలిచాడు

**బ్రెయిన్ డెడ్ తో రైతు మృతి ,పలువురికి అవయవ దానం, కుటుంబ సభ్యులను అభినందించిన వైద్యులు,**

**ఎండపల్లి,ఏప్రిల్ 07,ప్రజా జ్యోతి,** రోడ్డు ప్రమాదంలో మరణించిన రైతు అవయవదానంతో ప్రాణదాత అయ్యాడు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట కు చెందిన రైతు మాసి పెద్ది నారాయణ రావు, తన పొలం వద్దకు వెళుతుండగా. అంబారీపేట స్టేజి సమీపంలో ఈనెల 2వ తేదీన సాయంత్రం సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై,తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు హుటాహుటిన కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్కు తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. వైద్యులు బ్రెయిన్డెడ్గా ప్రకటించారు. ఈపరిస్థితుల్లో మృతుని కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు దాతృత్వాన్ని చాటుకుని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. జీవన్దాన్ ద్వారా అవయవాలను సేకరించారు. రెండు కిడ్నీలు,ఒక లివర్ ను,హైదరాబాదు లోని అపోలో హాస్పిటల్కు తరలించారు. అనంతరం అవయవ దానంకు అంగీకరించిన కుటుంబ సభ్యులను వైద్యులు అభినందించారు,



## ఉపాధి హామీ కూలీల వద్దకు

# బడిబాట కార్యక్రమం



**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి** చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ముందస్తు బడిబాటలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ పాలక వర్గము మరియు పుర ప్రముఖులు కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం జరుగుతున్న సనుగుల అటవీ ప్రాంతమైన మైసమ్మ గుట్ట వద్దకు చేరి అక్కడి ఉపాధి హామీ కూలీలతో ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును అక్కడ పిల్లలను చదివించాల్సిన ఆవశ్యకతను గురించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల పని పట్ల నిబద్ధత మరియు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలోని ఉపాధ్యాయులు బోధిస్తున్న పద్ధతులు నేర్పిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలు సామాజిక సాంస్కృతిక అంశాల బోధన మరియు మధ్యాహ్న భోజనం మంచినీరు మొదలైనవి అందించే క్రమంలో పాఠశాల లో జరుగుతున్న వివిధ రకాల కార్యక్రమాల గురించి మైసమ్మ గుట్ట ప్రాంతంలో ఉపాధి హామీ నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీలకు వివరించి వారి పిల్లలను వారి మనుమలను మనుమరాలను సనుగుల ప్రాథమిక పాఠశాలలోనికి ఉన్నత పాఠశాలలోనికి చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రైవేట్ పాఠశాల కంటే మన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యను ఆరోగ్యకరమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనము రాగునీరు మొదలైన అందిస్తున్నామని దాంతో విద్యార్థుల ఆల్రౌండ్ డెవలప్మెంట్ సర్వతో ముఖాభివృద్ధి చెంది మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారని వారికి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, మేకల పద్మ నాతరి నాగమణి కొరెపు శ్రీనివాస్ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ ఉప సర్పంచ్ శనిగరం స్వామి గారు ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కమలాకర్ సాయి కృష్ణ, రాజశేఖర్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు



### ఖాళీగా ఉన్న సిఏ పోస్టును

## వెంటనే భర్తీ చేయాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్**

**గంభీరావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, నర్మల గ్రామానికి సంబంధించి మహిళా గ్రూపు సి ఎ ఒక ప్రత్యేక పరిస్థితుల్లో రాజీనామా చేసి 4 నెలలు గడుస్తున్న నేటి వరకు కూడా ఉద్యోగం భర్తీ చేయకపోవడం శోచనీయం. కాగా గతకొన్ని రోజుల క్రితం నియామకానికి తేదీలను ప్రకటించి రద్దు చేయడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇప్పటి వరకు ఎవరిని నియమించకపోవడం అధికారుల వైఫల్యంగా భావించడమే కాకుండా పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. పరీక్ష నిర్వహించి నేటి వరకు నియమించకపోవడం తో ఎవరి ప్రలోభాలకు తలొగ్గి ఎంపిక రద్దు చేయాల్సి వచ్చిందో సంబంధిత బాధ్యతగల అధికారులు వెంటనే తెలపాలి అనిడిమాండ్ చేశారు. సి ఏ ఉద్యోగ నియామకంలో అర్హులైన వారిని వెంటనే నియమించాలని లేనియెడల (ఎమ్మెస్) ఏపిఎం ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు స్వామి దేవేందర్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.





### వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐ జే యు)

## నూతన కార్యవర్గం ఎన్నిక

**వేములవాడ,ఏప్రిల్.7:ప్రజాజ్యోతి** వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రాపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా కంకణాల శరత్ బాబు ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం సహాయ కార్యదర్శిగా మదాం బాబు కోశాధికారిగా గడీల ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల శ్రీనివాస్, హబీబ్ పాషా, కాజా నైముద్దీన్, ఎనుగందుల నగేష్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, గొంగళ్ళ రవికుమార్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రేగుల దేవేందర్ ప్రకటించారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### ముస్తాబాద్‌లో ఐదో తరగతి విద్యార్థులకు

## ప్రతిభా పాటల పోటీలు ఘనంగా నిర్వహణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఐదో తరగతి విద్యార్థుల కోసం మండల స్థాయి ప్రతిభా పాటల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో సుమారు 115 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గౌరవ మండల విద్యా అధికారి ( ఎం ఈ ఓ ) నిమ్మ రాజిరెడ్డి నగదు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ప్రథమ బహుమతిని ఎండి రిజ్వాన్ ( ఎంపీపీ ఎస్ ఆవునూర్), ద్వితీయ బహుమతిని నితీష్ కుమార్ (ఎంపీపీ ఎస్ బంధనకల్), తృతీయ బహుమతిని కె విష్ణువర్ధన్ ( ఎంపీపీ ఎస్ ముస్తాబాద్) సాధించారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పవనశ్రీ స్వామి, మంజుల, జ్యోతి, అంజయ్య, మల్లేశం, శ్యామ్ సుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



### ముర్రాపూర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి

## ప్రజా బాట కార్యక్రమం

**ముస్తాబాద్, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని మొర్రపూర్ గ్రామంలో ఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో "ప్రజా బాట" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూక్యా రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏ ఈ విష్ణు తేజ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ స్థాయిలోనే విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపేందుకు "ప్రజా బాట" కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను నేరుగా అధికారులకు వివరించగా, అధికారులు వాటిని నమోదు చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఏ ఈ విష్ణు తేజ, లైన్ ఇన్స్పెక్టర్ జగదేశ్, అసిస్టెంట్ హెల్పర్లు రమేష్, దేవేందర్ రెడ్డి, వెంగల్ రెడ్డి, గిస శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లడించారు.





### బాలల అభ్యున్నతికి.

## అన్ని శాఖలు పనిచేయాలి.

**ఎం.పీ.డీ.వో కలికోట రామ్మోహన చారి.**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)**బాలల అభ్యున్నతి కొరకు. అన్ని శాఖలు పనిచేయాలని. ఎంపీడీవో కలికోట రామ్మోహనచారి .అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. మండల పరిషత్ కార్యాలయంలో. మహిళా శిశు .దివ్యాంగుల. వయోవృద్ధుల .సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.జిల్లా బాలల పరిరక్షణ. విభాగం జిల్లా మహిళా .సాధికారత కేంద్రం సౌజన్యంతో.బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కొరకు సమావేశాన్ని మంగళవారం రోజుననిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. . ఎం.పీ .ఓ .శ్రీధర్. డాక్టర్. మహేందర్ .మహేష్. రాము.. సూపర్వైజర్ పద్మ. కల్పన. రమాదేవి.నిర్మల. శ్రావణ్.వివిధ గ్రామాల సెక్రెటరీ లు .పాల్గొన్నారు.





## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ):** భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ నాయకత్వంలో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, కోల కృష్ణ, జిల్లెల్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, పప్పుల శ్రీకాంత్, దీటి సత్యం, మీస స్వామి, ఒరగంటి సత్యం, కటకం మహేష్, పున్నం అనిల్, రంజాన్ వెంకటేష్, సర్దాని నందం, యాదగిరి బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి కెసిఆర్ క్రికెట్ కప్ ఏర్పాట్లు పరిశీలన

**ముస్తాబాద్, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ):** 10వ తేదీ నుండి నిర్వహించనున్న జిల్లా స్థాయి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించి గ్రౌండ్‌ను పరిశీలించడం జరిగింది.అలాగే ముస్తాబాద్ మండలంలో నిర్వహించనున్న మండల స్థాయి పోటీల కోసం సమ్మక్క-సారక్క వద్ద ఉన్న పులి చేరుకుంట గ్రౌండ్‌ను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.




## తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సును విజయ వం తం చేసుకుందాం

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి** మంగళవారం మధ్యాహ్నం 200గంటలకు తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరం TUF కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగు ఈ నెల 18వ తేదీన వేదిక మర్రికృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ తార్నాక హైదరాబాద్ నందు శనివారం ఉదయం 1000 గంటల నుండి మధ్యాహ్నం 100 గంట వరకు రాష్ట్ర సదస్సు నిర్వహించబడును భోజన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 200 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ రాష్ట్రంలోని33 జిల్లాలోని ఉద్యమకారులు కళాకారులు కవులు సాహితీవేత్తలు గాయకులు రచయితలు మహిళ ఉద్యమ కళాకారులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాను అలాగే ఉప్పెనై ఎగిసిపడే సముద్రపు కెరటముల ఉద్యమ వీరుడా కళాకారుల వీరవంతల్లారా రా కదిలి రా మన హక్కుల కొరకై నినాదించుటకు పిలుస్తుంది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 33 జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు గ్రామస్థాయి అధ్యక్షులు కన్వీనర్లు పూర్తి బాధ్యతలు తీసుకొని ఈనెల 18న దగా పడ్డ మన బ్రతుకుల కోసం దండు కట్టి కదలిరండి అని ఉద్యమ కారులు కళాకారులు రాష్ట్ర సదస్సులో పాల్గొనే విధంగా కృషి చేయగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం

# ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష***
- **నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు***
- **పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితం — ఎవరూ డబ్బులు తీసుకోకూడదు***
- **ఆసుపత్రిలో పరిశుభ్రత, సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి;**
ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షస్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి* తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,* ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రోగుల సౌకర్యాల కోసం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రోగులు మరియు వారి సహాయకుల కోసం అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.

సదారం శిబిరాన్ని ప్రత్యేక భవనానికి మార్చినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా మెడికల్ బోర్డు తరలింపును కూడా సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు.

ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

వైద్యులు సమయానికి హాజరు కావడం నిర్ధారించుకోవాలని, వివిధ విభాగాలలో ఉన్న ఖాళీలను అవుట్‌సోర్సింగ్ విధానంలో త్వరితగతిన భర్తీ చేయాలని తెలిపారు. ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయిలో డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఆరోగ్య పరీక్ష ఫలితాల అందజేతలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఈ స్థాయిని మరింత మెరుగుపర్చేందుకు గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి అవసరమైన పరికరాల జాబితాను అంచనాలతో సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈఎన్‌టి విభాగానికి సంబంధించి అవసరమైన పరికరాలు సమకూర్చి, ఓపీ సేవలు ఆలస్యం లేకుండా రోగులకు అందించాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకంపై ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు సీుకోవాలని తెలిపారు. వార్డులకు సంబంధించిన వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకుండా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా జరగాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.* ఫోరెన్సిక్ విభాగంలో వైద్యుల కొరత ఉన్నందున అవసరానికి అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోగికి ఉచితంగా మరియు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి కలెక్టర్ అందజేసిన 20 ఏసీలు, 23 ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రోగులు, వారి బంధువులు ఎవరూ నిల్చోకుండా అందరూ కూర్చునే విధంగా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి నుంచి వచ్చే బయోడిగ్రేడబుల్ చెత్త నిబంధనల ప్రకారం డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ప్రతి నెల ఎన్ని ఆపరేషన్స్ చేస్తున్నారో రికార్డు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణా గ్రామీణ జీవన శైలికి దర్పణం కాపు రాజయ్య.

# విక్కుర్తి లక్ష్మినారాయణ ప్రధా నోపాధ్యాయుడు




**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి**
తెలంగాణ గ్రామీణ జీవన చిత్రకళా నైపుణ్యాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన తెలంగాణ చిత్ర కళాకారుడు కాపు రాజయ్య 101వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో కాపు రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ " తెలంగాణా గ్రామీణ జీవన చిత్రకళా శైలికి జాతీయ స్థాయిలో వన్నె తెచ్చిన చిత్రకారుడు కాపు రాజయ్య అని, కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్దిపేటలో ఏప్రిల్ 7, 1925న ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడని, చిన్నప్పటినుండి చిత్రకళ పట్ల మిక్కిలి ఆసక్తి ఉన్న రాజయ్య గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ హైదరాబాద్ నందు డిప్లొమా చేసి చిత్రాన్ని లండన్ నుండి వెలువడే ఒక పత్రిక ముఖచిత్రంగా ప్రచురించిందని, 1962 సంవత్సరంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాపు రాజయ్య ను ఘనంగా సన్మానించిందని, తెలంగాణా మట్టి వాసనలను తన కుంచె కు అద్దిన రాజయ్య ప్రజా కళాకారుడిగా కీర్తింపబడ్డాడని, ప్రభుత్వ సన్మానాల కంటే ప్రజల అభిమానానికి విలువనిచ్చేవారాయన అని, నిజాం కాలం మొదలుకొని ములుగు పోలీసులు విద్యార్థులపై చేసిన అఘాయిత్యాల వరకు ఎన్నో వాస్తవ సంఘటనలను, గ్రామీణ పేదల జీవన విధానాలను తన కుంచతో మహాదద్భుతంగా చిత్రించారని, ఆయన ఎన్ని దేశాలు తిరిగి వచ్చినా, మరెన్నో సన్మానాలు, పురస్కారాలు అందుకున్నా లాల్చీ, పైజామాతో సైకిల్ పై తిరుగుతూ జనంతో మమేకమై సాదాసీదా జీవితాన్నే గడిపాడని, సిద్దిపేటలో ఒక ఆర్ట్ మ్యూజియం బతుకమ్మ, బోనాలు, ఎల్లమ్మ, జోగి లాంటి అచ్చమైన తెలంగాణ పండగలే కాదు వీధి నాటకం, బుర్రకథ, శారదగాండ్లు లాంటి తెలుగు కళా వారసత్వ సంపదలను భారతీయ కళా సేవకు మొదటగా పరిచయం చేశారని, అంతేకాదు సుబ్బండ వర్ణాల కుల వృత్తుల్లో జీవిత సౌందర్యాలను, ఆటుపోట్లను, భారతీయ కళా చరిత్రలో దృశ్యబద్ధం చేసింది రాజయ్యే నని, రాజయ్య చేసిన కళా జీవన కృషికి తెలుగు జాతి చేతులెత్తి నమస్కరించాల్సిందేనని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



#### ఈ నెల 26నుంచి 27వరకు రాష్ట్ర

## స్థాయి క్రీడా పోటీలు :

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -07 ప్రజా జ్యోతి,:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ఈ నెల 26 నుండి 27 వరకు మేడ్చల్ జిల్లా లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 26 మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల లోపు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, పాఠశాల నుండి 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (ఒరిజినల్ , 4 సెట్ల జిరాక్స్ కాపీలు), 5 పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పెద్దపల్లి జిల్లా నుంచి కొమ్మ శ్రేనిక (జూలపల్లి), తంగెళ్ల శ్రీహిత (సుల్తానాబాద్), గోపతి అనన్య (ఓదెల), చెర్ల ఆకాంక్ష (పెద్దపల్లి), ఏదుల్ల ప్రజ్వల్ (ధర్మారం), కుక్కల శివ కేశవ (పెద్దపల్లి), కత్తెరమల్ల శ్రేనిక్ (అంతర్గాం) పాటిబండ్ల వికుల్ (రామగుండం), ఆరెల్లి హిమాన్షు (గోదావరిఖని), మను బోతుల విరాజ్ చంద్ర (మంథని), చింతముల్ల సిద్ధార్థ్ (జూలపల్లి) విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఇతర వివరాల కోసం 9989090097 ,9963960063 నంబర్ల లో సంప్రదించవచ్చని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి ద్వారా నేరుగా సమస్యల పరిష్కారం

#### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి;** ప్రజల సమస్యల పరిష్కారానికి ఎటువంటి మధ్యవర్తులు అవసరం లేదని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సేవలు అందించే పేరుతో కొంతమంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు.ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. అలాగే బుధవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మధ్యవర్తులను నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### చింతలపల్లి ప్రాథమిక పాఠశాలలో

# గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహణ




**ధర్మారం,ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చింతలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.ఎం.ఓ డా. పి.ఎం. షేక్,ఎం.ఈ.ఓ ప్రభాకర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని వారు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ధర్మారం మండలంలో ప్రస్తుతం ఒక్క ప్రీ ప్రైమరీ పాఠశాల చింతలపల్లిలోనే ఉన్నందున, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎం.ఈ.ఓ ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర రజిత వెంకటేశం, గ్రామ కార్యదర్శి ప్రకాష్,వార్డు సభ్యులు లత,శంకరమ్మ, కుమార్,ఏఏపీసీ చైర్మన్ విజయ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత,ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు స్రవంతి, ఆయా వెన్నెలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉపాధ్యాయుల సేవలను అభినందించారు.

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఏప్రిల్,7:ప్రజాజ్యోతి** వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలకేంద్రంలో ఏఎంసీ పరిధిలోని డిసిఎంఎస్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 2400 రూపాయల మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అందుకే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం తరపున కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇచ్చామని అలాగే రైతు ఋణమాఫీ చేశామని అన్నారు. వ్యాసాయనికి కావలసిన పనిముట్లను కూడా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వరి పంట పొలాలకు ఎల్లంపల్లి నీరు కూడా అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, పల్లి గంగాధర్,గడ్డం స్వామి, కేసిరెడ్డి నర్సారెడ్డి, సనుగుల గంగాధర్, అక్కెనపెల్లి శ్రీనివాస్, దువ్వక గంగాధర్, కట్కూరి దాసు, దాసరి గంగరాజం, ఎర్రం రాజలింగం, దయ్యాల శ్రీనివాస్, వార్డు మెంబర్లు, అధికారులు, మార్కెట్ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.



# తోడేటి సంధ్యకు అంజనీ పుత్ర సంస్థ కు ఎలాంటి సంబంధం లేదు

- **వివాదాల్లో కి ఆంజనీపుత్ర సంస్థ ను వాడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం..**
- **ఆంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి,**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ కు చెందిన తోడేటి సంధ్యకు శాంతి నగర్ కు చెందిన దంపతులు ఒద్దం స్వరూపచిన్నయ్యకు సంబంధించిన వివాదంలో ఆంజనీ పుత్ర సంస్థకు ఎలాంటి సంబంధం లేదని అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు గతంలో తమ సంస్థలో రూ. 8.65 లక్షలతో ప్లాటు కొనుగోలు చేయగా ప్లాటు తాలూకు రిజిస్ట్రేషన్ కూడా పూర్తి అయ్యి 2 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు. ఇటీవల బాధితుల వద్ద డబ్బు, బంగారం కాజేసిన ఘటనలో తోడేటి సంధ్య అనే మహిళ తమ సంస్థ పేరును వివాదాల్లో వాడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అంజనీ పుత్ర సంస్థ ప్లాటు విక్రయం, రిజిస్ట్రేషన్ విషయాల్లో ఖచ్చితంగా ఉంటుందన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడి అంజనీ పుత్ర సంస్థ పేరు వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 లక్షలు ,7తులాల బంగారం మేర వృద్ధ దంపతులకు టోకరా వేసిన ఘటనలో సంధ్యపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంజనీ పుత్ర సంస్థ 8 జిల్లాల వరకు విస్తరించి ఉందనీ ఎక్కడా తమ వినియోగదారులు, ప్రజలు ఇబ్బంది పడ్డ దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రజలు, సంస్థ వినియోగ దారులు గమనించాలని కోరారు. ఇలాంటీ సంఘటన పురావృతం అయితే ఉపేక్షించేది లేదన్నారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సతీష్ కుమార్

**ధర్మారం,ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి న్యూస్):** భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉత్సవ కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా బొమ్మగాని సతీష్ కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ ధ్యాగేటి రాజేశ్వరి, చేనెల్లి సాయికుమార్,జాడి రాజయ్యలను ఎంపిక చేయగా,ముఖ్య సలహాదారులుగా ద్యాగేటి ఉదయ్ యాదవ్,దేవి రాజలింగు నియమితులయ్యారు.వైస్ చైర్మన్‌లుగా దూడ తిరుపతి, ఎదుల్ల అంజయ్య,ఎండి బాబా,దేవి అజయ్,పిట్టల స్వరూప రాణిని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల మహేష్,కోశాధికారిగా సాగంటి కొండయ్య,సంయుక్త కార్యదర్శిగా దేవి లావణ్య బాధ్యతలు స్వీకరించగా, కార్యవర్గ సభ్యులుగా బొల్లి సూర్యచరణ్,దేవి రాజేందర్, సోగాల వంశీకృష్ణ,దేవి అనుదీప్,బొల్లి సాయి వర్ధన్‌లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వీఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్,సుంచు మల్లేశం, దేవి నలినీకాంత్,ఓరెం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నర్మాల మస్జీద్ అనుబంధ భూమి కొనుగోలుకు సర్పంచ్ ఆర్థిక సహాయం



**గంభీరావుపేట ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి)**గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మస్జీద్ అనుబంధ భూమి కొనుగోలు కోసం నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన అంజనేలు మంగళవారం రోజున రూ .20,000/రూ ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మరియు కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో మతసౌహార్దానికి ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. మస్జీద్ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని సర్పంచ్ పేర్కొన్నారు.ఆకాంక్షించారు. సహాయం అడిగిన వెంటనే ఆర్థిక సహాయం కోసం ముందుకు వచ్చిన నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన అంజనేలు కి ముస్లిం కమిటీ తరుపున షేక్ షబ్బీర్ ప్రత్యేక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కళ్యాణ్ కుమార్,చంద్రయ్య, గ్రామస్తులు రత్నాకర్ , బాలనర్సు, శ్రీనివాస్,ఏడబోయిన అనీల్,ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ఆసిఫ్,కోశాధికారి సమీర్, సభ్యులు హెదుల్ హుస్సేన్, అహ్మద్ హుస్సేన్,జహీర్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మారం,ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకుడు,8వ వార్డు సభ్యుడు దాసరి సాగర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ధర్మపురి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దాసరి సాగర్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం చామనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ గోవింద్,ఈఢుల రాజేందర్ రెడ్డి ,గోనె ప్రశాంత్ రెడ్డి, గంగాధర రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### పదో తరగతి పరీక్ష కేంద్రాలను
## తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి )**

నగరంలో మంగళవారం పలు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 , కోతి రాంపూర్ లోని (సవరన్) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపైవిధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...

**సర్పంచ్ అప్పల నాగభూషణం.**

**కొనరావుపేట, ఏప్రిల్.07(-ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఉపాధి హామీ జరుగుతున్న ప్రదేశాన్ని సర్పంచ్ అప్పల నాగభూషణం , సందర్శించారు . గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.వేసవి కాలంలో కూలీలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీల సంక్షేమమే తమ ప్రధాన లక్షమని అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**చొప్పదండి ,ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 46 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కేక్ కట్టింగ్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య , కొలిమి కుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, చిట్యాల పల్లి సర్పంచ్,వార్డ్ కౌన్సిలర్ లు ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, ఒలుగొత్తుల సురేష్, ఉప సర్పంచ్ రాగంపెట్ రవీందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, సింహాచలం ప్రభాకర్, ఎండి ఖాజు, ఆకుల సురేష్,



బోడిగె తిరుపతి,మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, దొంగరి రమేష్, సామిడి శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం సుల్తానాబాద్‌ను అద్దంలా తీర్చిదిద్దుతా:

**ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణారావు**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 10వ వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు చెప్పారు.




విద్యా రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, రోడ్ల విస్తరణ, ఆధునికీకరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్మించిన ఆధునిక బీటీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి "అద్దంలా" తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల్లో చాలామంది పనులు ప్రారంభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, దీనిపై వెంటనే సమీక్ష నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, కౌన్సిలర్లు, అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్లో వంట సామాగ్రి ఎత్తుకెళ్లిన దొంగలు,

**శంకరపట్నం:ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొత్తగట్టు గ్రామంలో ప్రైమరీ స్కూల్లో గుర్తు తెలియని దొంగలు అర్ధరాత్రి వంట గదిలోని సామాన్లను గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లినట్లు హెచ్ ఎం మధుసూదన్ తెలిపారు తెలిసిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన వంటగది తలుపులను వేసిన తాళం పగలగొట్టినట్లుగా గమనించారు అనంతరం లోపలికి వెళ్లి చూడగా రెండు గ్యాస్ సిలిండర్లు వంట పాత్రలు మరియు వంట సామాగ్రి దొంగలించినట్లుగా గుర్తించారు

## గంజాయి స్మగ్లింగ్ కేసులో నలుగురికి 12 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2 లక్షల జరిమానా

**సుల్తానాబాద్, ఏప్రిల్ 7: (ప్రజా జ్యోతి)**

గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు నిందితులకు పెద్దపల్లి జిల్లా కోర్టు గట్టి శిక్ష విధించింది. ఒక్కొక్కరికి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

పోలీసుల వివరాల ప్రకారం... 2019 ఫిబ్రవరి 9న సుల్తానాబాద్ చెరువు కట్ట సమీపంలో రాజీవ్ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన మారుతి సుజుకి SX4 కారును పోలీసులు ఆపి తనిఖీ చేశారు. కారులో 67 ప్యాకెట్లలో సుమారు 144 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన రామ్ గుణాజీ, సయ్యద్ హుసేన్సాబ్, మెదక్ జిల్లా చెందిన కేతావత్ మారుతీ, జాదవ్ విజయ్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తహసీల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి గంజాయి మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. అప్పటి సీఐ జి. మహేందర్ రెడ్డి కేసును దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

పెద్దపల్లి జిల్లా కోర్టులో ఈ కేసు విచారణ కొనసాగగా, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కె. సునీత నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించి శిక్ష విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి సాక్ష్యాధారాలు సమర్పించి, వాదనలు సమర్థంగా వినిపించడం ద్వారా నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేసు విచారణలో సాక్ష్యాధారాలు సమర్పించడంలో సహకరించిన పోలీసు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



**గంభీరావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ సి.హెచ్.ఓ రమేష్ ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్-07 ప్రజా జ్యోతి:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి జీవ శాస్త్రం పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7495) మంది హాజరు కావాల్సి ఉండగా, (7485) మంది హాజరు కాగా,(10) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## పాడి గేదెల రుణ పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**ధర్మారం,ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం 202526 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాడి గేదెల రుణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు .ఈ పథకం కింద మండలానికి మొత్తం 150యూనిట్లు మంజూరు చేయబడినట్లు వెల్లడించారు.ప్రతి యూనిట్‌లో రెండు పాడి గేదెలు ఉండగా,ఒక్క యూనిట్ ధరను రూ.2.00 లక్షలుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.అర్హులైన ఎస్సీ వర్గాలకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 25,2026గా నిర్ణయించారు.అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## జీవి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు,

**శంకరపట్నం: ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు గారి బర్త్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ,బి ఆర్ఎస్, పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి పొద్దుటూరు సంజీవరెడ్డి సర్పంచులు పరుశరాములు కొయ్యల, తాళ్లపల్లి మొగిలి నేలవేణి మహేష్ మాజీ సర్పంచులు పల్లె సంజీవరెడ్డి రంజిత్ రావు భద్రయ్య మోరే శ్రీనివాస్ ఉప సర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు శ్రీనివాసరెడ్డి వావిలాల రాజు గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**చొప్పదండి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం అందుబాటులో ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని వినియోగించుకొని వైద్య ఆరోగ్య సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీ కీర్తన, డాక్టర్ సురేందర్, సిహెచ్ఓ వెంకట స్వామి, సూపర్వైజర్లు శ్రీదేవి, జకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజా బాట

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాబాట కార్యక్రమం లో భాగంగా తంగళ్ళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్ శ్రీ ఎస్ అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరిత గతిన పూర్తి చేయాలన్న సంకల్పంతో ప్రజాబాట నిర్వహిస్తున్నామని గ్రామంలోని ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్లను,లూస్ లైన్ల ను సరి చేయడం,వంగిన పోల్స్ ని సరి చేయడం,ఐరన్ పోల్స్ ను మార్చడం ,లో వోల్టేజ్ సమస్యలు ఉంటే అదనపు ట్రాన్స్ఫార్మర్లు బిగించడం వంటి పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ గ్రామంలోని రైతులకు రెండు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని మరియు ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్లు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని వాటిని రోడ్డు పక్కకు మార్చాలని విన్నవించారు. రైతులు తెలిపిన సమస్యలను వారం రోజులలో పరిష్కరిస్తామని డి ఈ హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ సాయి కృష్ణ,ఉప సర్పంచ్ పరుశురాం,విద్యుత్ శాఖ కుశాల్,భూపతిరెడ్డి,మార్కెట్ బాలు,,శంకర్,అజయ్ నారాయణ గోపి ఏడిఈ,మధుకర్ ఏఈ,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలకు న్యాయం చేయండి..

## ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి

**సుల్తానాబాద్, ఏప్రిల్ 7: (ప్రజా జ్యోతి)** "సార్ మీరు తలుచుకుంటే మా జీవితాలు బాగుపడతాయి" అంటూ రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ను వేడుకున్నారు. మంగళవారం ఆయనను కలిసి తమ సమస్యలను వివరించి వినతి పత్రం సమర్పించారు.రెండవ ఏఎన్ఎంలుగా దాదాపు 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో, అధిక పనిభారంతో పనిచేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమను రెగ్యులర్ చేయడంలో వరుస ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. గతంలో రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి అప్పట్లో ప్రతిపక్ష నాయకుడిగా హాజరై న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని వారు ప్రస్తావించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా ఉన్న మీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండవ ఏఎన్ఎంల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తే తక్షణమే న్యాయం జరుగుతుందని తమకు నమ్మకం ఉందని తెలిపారు. రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ, అదనపు పనిభారం భరిస్తున్నామని, అయినప్పటికీ సరైన గుర్తింపు, భద్రత లభించడం లేదని వాపోయారు.



## ముస్తాబాద్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఆవునూరు విద్యార్థి ప్రతిభ



**ముస్తాబాద్, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ (ఐదవ తరగతి) పరీక్షలో మొత్తం 33 పాఠశాలల నుండి 111 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో ఆవునూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి ఎండీ రిజ్వాన్ 50లో 43 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు గోల్డ్ మెడల్‌తో పాటు ₹1000 నగదు బహుమతిని మండల విద్యాధికారి రాజి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవీందర్ గారు విద్యార్థిని శాలువాతో సత్కరించారు.విద్యార్థి సాధించిన ఈ విజయంపై గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## వరికొయ్యలను కాల్చొద్దు.. కలియదున్నండి

- పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన
- సబ్సిడీ యంత్రాన్ని ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్



**కొడిమ్యాల, ఏప్రిల్ 07,(ప్రజాజ్యోతి):**వరి కోతల తర్వాత పొలాల్లో మిగిలే కొయ్యలు, అవశేషాలను కాల్చకూడదని జిల్లా వ్యవసాయాధికారి వి. భాస్కర్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా సంగ అంజయ్యకు అందిన వరి గడ్డి కట్టే యంత్రాన్ని క్షేత్ర స్థాయిలో ప్రారంభించి, యంత్రం పనితీరును పరిశీలించారు. వరి కోత అనంతరం పొలాలను సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారానికి నష్టం కలుగుతుందని తెలిపారు. అవశేషాలను భూమిలో కలిపి దున్నడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని వివరించారు.రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాబోయే వానకాలం సీజన్‌లో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను, అలాగే వరి సన్న రకాల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, గ్రామ సర్పంచ్ జీవన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేష్, ఏఈఓలు తేజస్విని,రాజేష్, గ్రీష్మ, శ్రీలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐస్‌క్రీమ్ విక్రయాలు బంద్ సరే... మద్యం, బెల్ట్ షాప్‌ల పరిస్థితి ఏంటి..?

- మౌనంగా పంచాయతీ పాలకవర్గాలు..!
- పాలకవర్గాలపై విశ్వాసం కోల్పోతున్న గ్రామప్రజలు.
- అక్రమ మద్యం, బెల్ట్ షాప్, గుడుంబా విక్రయాలపై యువత ఆగ్రహం!
- మూగబోయిన పాలకవర్గాలు... మామూళ్ల మాయలో గ్రామ పరిపాలన!




**కథలాపూర్, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో పిల్లలు, ప్రజల ఆరోగ్య కారణాలు, హైజీన్ పేరుతో కఠిన చర్యలు చేపడుతూ ఐస్‌క్రీమ్ విక్రయాలపై నియంత్రణలు విధిస్తూ చేసిన పంచాయతీ పాలకవర్గాల తీర్మానాలు ప్రజల్లో పాలకవర్గాల పాలనపై విశ్వాసాన్ని నింపారు. ఈ నేపథ్యంలో, గ్రామాల్లో అక్రమ మద్యం, బెల్ట్ షాపు, గుడుంబా విక్రయాల విషయంలో మాత్రం పాలకవర్గాల మౌనం, నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కథలాపూర్ మండల వ్యాప్తంగా అక్రమంగా పెరుగుతున్న బెల్ట్ షాపులు, గుడుంబా విక్రయాలు ప్రజలకు పెద్ద సమస్యగా మారాయి. అక్రమ మద్యం, బెల్ట్ షాప్‌లకు వీడీసీలు అండ ఐస్‌క్రీమ్ వంటి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, గ్రామాల్లో బెల్ట్ షాపులు, గుడుంబా విక్రయాలు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, స్థానికంగా ఏర్పడిన అనధికార కమిటీల మద్దతుతో ఈ అక్రమ వ్యాపారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ అక్రమ కార్యకలాపాలకు కొన్ని విడిసి (గ్రామ అభివృద్ధి కమిటీ) సభ్యులు పరోక్షంగా అండగా నిలుస్తున్నారని "అడిగినంత ఇస్తే చాలు... అక్రమ దందాకు లేదు అడ్డు" అన్నట్లుగా పరిస్థితి మారిందని నెలనెలా మామూళ్ల వసూలు చేసి, అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మౌనంగా పంచాయతీ పాలకవర్గాలు! ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ పాలకవర్గాలే మౌనంగా ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల వీడిసిల (గ్రామ అభివృద్ధి కమిటీ) కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తుల్లో ప్రశ్నలు మొదలవుతున్నాయి.పాలకవర్గాలపై విశ్వాసం కోల్పోతున్న గ్రామ ప్రజలుఅనుమతి లేకుండానే రాత్రింబవళ్లు ప్రతి గ్రామం ప్రతి వీధిలోనూ బెల్ట్ షాపులు ఏర్పడి, పేద కుటుంబాలు రోడ్డెక్కుతుండడం, యువతను మద్యానికి బానిసలుగా మారుస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులు బహిరంగంగానే నడుస్తుండగా, గుడుంబా విక్రయాలు కూడా విస్తృతంగా కొనసాగుతున్నాయన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో సమస్యలపై హామీ ఇచ్చి గెలిచిన ప్రజాప్రతినిధులు ఎన్నికలు ముగిసి నాలుగు నెలలు గడిచినా ఈ సమస్యపై పంచాయతీ పాలకవర్గాలు మౌనంగా ఉండడంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్పంచులకు సమస్యగా మారిన వీడిసి కమిటీలు గ్రామ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాల్సిన సమయంలో ఇక గ్రామ సర్పంచులు ఈ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విడిసి కమిటీలు ప్రధాన సమస్యగా మారి తలనొప్పిగా తయారైంది అంటూ పలువురు సర్పంచులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నెలవారీగా డబ్బులు తీసుకుని అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని కూడా ఆరోపణలు ప్రజల్లో వెల్లువెత్తున్నాయి. ఇప్పటికే అక్రమ మద్యం, బెల్ట్ షాప్ వంటి కార్యకలాపాలు గ్రామంలో విస్తరిస్తుండటంతో ప్రజల్లో, ప్రత్యేకంగా యువత భవిష్యత్తును దెబ్బతీసే మద్యం విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు, ఎక్సైజ్ శాఖలు జోక్యం చేసుకుని అక్రమ మద్యం విక్రయాలు, వీడీసీలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చూడాలి మరి పంచాయతీ పాలకవర్గాలు మూగబోయి మౌనంగా ఉండిపోతారో.. లేక మద్యం ముక్త గ్రామాలుగా మారుస్తారో.!

## రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కథలాపూర్, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):** రైతుల ప్రయోజనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ఇస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు పంటలకు మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని విప్ పేర్కొన్నారు. అనంతరం అర్హులైన 86 మంది లబ్ధిదారులకు రూ.31.81 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుండ్ర నారాయణ రెడ్డి, సర్పంచ్ న్యావనంది శేఖర్, మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు,